

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

10 జనవరి 2026 | పేజీలు : 08 | శనివారం




# ప్రజా సమస్యల పరిష్కారమే మన లక్ష్యం కావాలి

- అధికారంలోకి వచ్చిన 19 నెలల్లో బుచ్చి పట్టణాభివృద్ధికి రూ.9.36 కోట్లు కేటాయించాం
- దాతలను ప్రోత్సహించి జిల్లాలో పీ4 ద్వారా తొలి అభివృద్ధి కార్యక్రమం చేపట్టింది బుచ్చి పట్టణంలోనే
- శంఖుస్థాపనలు చేసేసి అభివృద్ధి అని చెప్పుకోవడం కాదు, నిధులు సాధించి పనులు పూర్తి చేయాలి
- త్వరలో బుచ్చి మున్సిపల్ కార్యాలయం, మార్కెట్ కాంప్లెక్స్ ప్రారంభించబోతున్నాం
- ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :**

నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల వద్దకు పోయి ప్రజల సమస్యలు పరిష్కరించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బుచ్చిరెడ్డి పాళెం రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. 14, 15వ వార్డుల ప్రజా విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. సమస్య చిన్నదైనా, పెద్దదైనా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలని సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి తన నివాసంలో నిత్యం గ్రీవెన్స్ జరుగుతుందని, దాదాపు 75 శాతం సమస్యలు ఇంటి వద్దే పరిష్కారం అవుతున్నట్టు ఆమె పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 19 నెలల్లో బుచ్చి పట్టణాభివృద్ధికి 9 కోట్ల 36 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. రోడ్లు, డ్రైన్లు.. ఎక్కడ ఏది అవసరమో, దశల వారీగా అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక లాంటి పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లో తీసుకెళ్లి దాతలను ప్రోత్సహించి బుచ్చి పట్టణంలో

-మిగతా 2లో

# రూ.6675 కోట్లతో.. టాటా పవర్‌ప్లాంట్ కేటాయించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



నెల్లూరులోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో టాటా సంస్థ రూ.6675 కోట్లతో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనుండటం హర్షించదగ్గ విషయమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇక్కడ పరిశ్రమను కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఏళ్లుగా ఎలాంటి పురోగతి లేని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయని చెప్పారు. ఈ ప్లాంట్ ద్వారా దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని చెప్పారు. ఈ ప్రాంత పారిశ్రామిక పురోగతికి టాటా పవర్‌ప్లాంట్ ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయని, ఇది సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతకు నిదర్శనమన్నారు.

దేశీయ సౌర పరికరాల తయారీ

-మిగతా 2లో



# ఉన్నత ఉద్యోగం ఓవైపు.. ఆదర్శ వ్యవసాయం మరోవైపు

## ఘనత వహించిన చన్నూరు వాసి ఆలూరు రాధాక్రిష్ణారెడ్డి

నెల్లూరు జిల్లా దగదర్తి మండలం చన్నూరు గ్రామానికి చెందిన ఆలూరు రాధాక్రిష్ణారెడ్డి ఉన్నత విద్యావంతుడు. ఎంటెక్ పూర్తి చేసి మెరైన్ ఇంజినీర్‌గా ప్రపంచాన్ని చుట్టొచ్చాడు. ఆపై ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి గుత్తేదారుగా నిర్మాణ రంగంలో భారీ ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేశారు. వ్యవసాయంపై మక్కువతో సేంద్రీయ సాగుపై అనేక ప్రయోగాలు చేసి 14 రకాల పండ్ల సాగుపై దృష్టి పెట్టి రసాయనిక ప్రసక్తి లేకుండా వైవిధ్యమైన, నాణ్యమైన దిగుబడులు సాధించాడు. ప్రపంచంలోని విఖ్యాత శాస్త్రవేత్తలను సైతం ఆశ్చర్యపరిచారు.

**కావలి, మేజర్‌న్యూస్ :**




**విజ్ఞాన యూనివర్సిటీలో..**

ఎంపీ లావు కృష్ణదేవరాయులు ఆధ్వర్యంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ (ఐఏఆర్ఏ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ (ఐసీఏఆర్) సంయుక్తంగా నిర్వహించిన హార్టికల్చర్ యూనివర్శిటీల వైస్ ఛాన్స్‌లర్లతో మేధామదన సదస్సులో సాధారణ రైతు హెూదాలో పాల్గొన్న ఆయన.. తన పరిశోధన వివరాలను, ఫలితాలను

మిగతా 2

# జిల్లా సెంట్రల్ జైలు సందర్శించిన హెూం మంత్రి అనిత



నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలును రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఆకస్మిక తనకి చేపట్టి జైలులో ఖైదీల వసతులు, భోజనాలను పరిశీలించి ఖైదీలతో మాటామంతి, వారు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 2లో

# సంస్కార హీనుడు కాకాణి

### ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణ



**పొదలకూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి సంస్కార హీనుడని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం సోమిరెడ్డి ప్రారంభోత్సవాలు చేశారు. ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డు, జలజీవన్ మిషన్‌లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ప్రారంభించారు.

ప్రభుత్వం నుంచి వచ్చిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. కాకాణి చదువుకున్న సంస్కార హీనుడని అన్నారు. ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని అది మంచి సాంప్రదాయం కాదన్నారు. ఉద్దండులు ప్రాతినిధ్యం వహించిన సర్వేపల్లి లో కాకాణి లాంటి ప్రత్యర్థి దొరకడం తన కర్మని అన్నారు. కాకాణి వాడుతున్న భాష సభ్యసమాజం తలవంచుకునేలా ఉందన్నారు. పొదలకూరు ప్రాంతాన్ని తానెంతగానో అభివృద్ధి చేశానన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, టిడిపి నాయకులు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, ఆదాల సుగుణ, నెట్టెం పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సాయి విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు





**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక సాయి విద్యానికేతన్ ఆధ్వర్యంలో ఎస్వీబీవీడీ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, నృత్య కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్వీఎన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ తుపిలి నరేంద్రరెడ్డి, చైర్మన్ బి.వెంకటేశ్వర్లు విద్యార్థులకు సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామానాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రూ.6675 కోట్లతో టాటా పవర్‌ప్లాంట్ కేటాయించిన సీఎంకు ధన్యవాదాలు

*(మొదటి పేజీ తరువాయి)*

సామర్థ్యాన్ని పెంచడంతో పాటు..చైనా నుంచి దిగుమతి తగ్గించుకోవడానికి భారీ ప్రాజెక్టును ఏపీలో నెలకొల్పేందుకు టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) నిర్ణయం తీసుకో గా.. దేశంలోనే అతిపెద్దదైన 10 గిగావాట్ల సామర్థ్యం గల ఇంగాట్, వేఫర్ తయారీ ప్లాంట్‌గా ఇది నిలవనుందన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 200 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌తోపాటు కూటమి పెద్దలకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### ఉన్నత ఉద్యోగం ఓవైపు..

# ఆదర్శ వ్యవసాయం మరోవైపు

*(మొదటి పేజీ తరువాయి)*

వారి ముందుంచారు. సేంద్రీయ సాగులో రైతు రాధాక్రిష్ణారెడ్డి సాధించిన అపార విజయాలను గుర్తించిన యూనివర్సిటీస్ ఆఫ్ హెడ్ ఆఫ్ ఇండియా డిపార్ట్‌మెంట్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు ప్రత్యేక అభినందనలు తెలిపి రాధాక్రిష్ణారెడ్డిని అత్యుత్తమ రైతు శాస్త్రవేత్తగా గుర్తించి అవార్డును అందజేశారు.

ఈ సంద్భంగా పలువురు మేధావులు, మాట్లాడుతూ.. రాధాక్రిష్ణారెడ్డి రసాయనిక ఎరువులు, క్రిమిసంహారకాలు లేని పండ్ల ఉత్పత్తుల లక్ష్యంగా పరిశోధనలు చేయడం, విజయవంతంగా లాభదాయక సాగు విధానాలను పరిచయం చేయడం అద్భుతమన్నారు. ఇందుకోసం తన స్వంత నిధులు, స్వీయ పర్యవేక్షణతో దాదాపు 8 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఒక వ్యవస్థ సాధించేంతటి ఫలితం సాధించారని కొనియాడారు. ఏదో ఒక రకమైన పంటపై కాకుండా బహుళ రకాలపై పరిశోధనలు చేసి విజయాలు సాధించడం అసాధారణమన్నారు. అలాంటి వారికి ప్రభుత్వాలు బాసటగా నిలిస్తే.. ప్రపంచానికి మార్గదర్శి కాగలరన్నారు. అనంతరం అవార్డు గ్రహీత, పరోసాధనాత్మక రైతు రాధాక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన శైలిలో మనుషులు రసాయనిక సమ్మిళిత ఆహారంతో అనారోగ్యానికి గురవుతున్న విషయం తనను కలిచివేసిందన్నారు. దీంతో దీనిపై పరిశోధనకు తమ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. తాను ఈ తరహా పళ్ళను కర్ణాటక రాష్ట్రంలో 14 రకాలైన పండ్లను పండిస్తున్నట్టు వివరించారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో భారతదేశంలోనే అత్యున్నతమైన యూనివర్సిటీ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, మిగతా దేశంలో ఉండే అన్ని అగ్రికల్చర్ సంబంధించిన వైస్ ఛాన్సలర్‌తో అవార్డును అందుకోవడం తన కృషికి తగిన గుర్తింపుగా హర్షం వ్యక్తం చేశారు. కాగా రెడ్డి లాంటి రైతు దేశానికి వెన్నుముకగా భావిస్తూ, తను చేసే ప్రతి పనిలోనూ నిజాయితీ, నిబద్ధత కలిగి ఉండడం.. అంతటి ఫలితాలు సాధనలో కీలకమని పలువురు అభిప్రాయపడ్డారు.



### ప్రజా సమస్యల పరిష్కారమే మన లక్ష్యం కావాలి



*(మొదటి పేజీ తరువాయి)*

మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. శిలాఫలకాలు వేయడం, టెంకాయలు కొట్టడం తప్ప అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి గత పాలకులకు లేదనన్నారు. గత ప్రభుత్వంలో శంఖుస్థాపనలు చేసి శిలాఫలకాలు వేసి వదిలేసిన మైపాడు రోడ్డు, కొరుటూరు రోడ్లను తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక కాంట్రాక్టర్, సంబంధిత మంత్రులతో మాట్లాడి పూర్తి చేస్తున్న విషయాన్ని ఆమె వివరించారు. శంఖుస్థాపనలు చేసేసి అభివృద్ధి అని చెప్పుకోవడం తగదని, వాటిని పూర్తి చేసినప్పుడే తాము చేశామని చెప్పుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రత్యర్థి పార్టీ నాయకులకు హితవు పలికారు. దశాబ్దాల తరబడి పాలకులు పట్టించుకోని కోవూరులోని పీటర్స్ కెనాల్ కల్వర్ట్ నిర్మాణం, బాపన కాలువ ఆధునీకరణ పనులను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో తాము తలపెట్టిన ఫైర్ స్టేషన్ నిర్మాణం, మలిదేవి కాలువపై బ్రిడ్జ్ నిర్మాణం కూడా మేమే చేసామని క్లెయిమ్ చేసుకోవడానికి చాలా మంది వస్తారని వ్యంగ్యోక్తి విసిరారు. ప్రజల సమస్యలను సానుభూతితో పరిశీలించి సానుకూల పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేసే వారే నిజమైన నాయకులని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్థానిక నాయకులకు హితోపదేశం చేశారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు బ్యాంక్ ఛైర్‌పర్సన్ దొడ్ల విజయమ్మ, బుచ్చి కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఏటూరి శివరామకృష్ణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు యారటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, 14వ వార్డు కౌన్సిలర్ చీర్ల ప్రసాద్, 15వ వార్డు ఇంచార్జి బండ్ల కొండయ్య, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి శేషయ్య, మండల టిడిపి అధ్యక్షుడు గుత్తా శ్రీనివాసులు, బీజేపీ, జనసేన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా సెంట్రల్ జైలు సందర్శించిన హెూం మంత్రి



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలును రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఆకస్మిక తనకి చేపట్టి జైలులో ఖైదీల వసతులు, భోజనాలను పరిశీలించి ఖైదీలతో మాటామంతి, వారు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నెల్లూరు సెంట్రల్ జైలులో అధికారులు పనితీరు బాగుందని, అదేవిధంగా జైలులో ఉన్న ఖైదీలు కొన్ని రకాల ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నారని తెలియజేశారు. నెల్లూరులో రౌడీ మూకల ఆటకటించామని, 'రప్పా రప్పా బ్యాచ్‌లు' చట్ట వ్యతిరేక కార్యకలాపాలకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అంతేకాకుండా నెల్లూరు పోలీసుల పనితీరు బాగుందని, రౌడీయిజాన్ని రూపుమాపేందుకు కఠినమైన చర్యలు తీసుకుంటున్న జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం జైళ్లు, ఫైర్ శాఖలలో నియామకాలు చేపట్టలేదని, అందుకే ఎక్కువ ఖాళీలు ఉన్నాయని, త్వరలోనే నియమాకాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా హెూం మంత్రి వెల్లడించారు.



## రవి స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నందలిరవి ఉన్నత పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయక పండుగ అయిన సంక్రాంతి పిల్లలు, పెద్దలు, జరుపుకునే అతిపెద్ద తెలుగువారి పండగ అవడం విశేషం. ఇలాంటి పండుగను రవి స్కూల్ యాజమాన్యం సాంప్రదాయపద్ధంగా మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలను భోగిమంటలతో, పిల్లలకు రేగి పళ్లతో ఆశీర్వదించడంమూడవరోజు అభినవ నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించి సంతోష కరమైన వాతావరణాన్ని సృష్టించిన ఘనత రవి స్కూల్ యాజమాన్యానికే దక్కుతుందని వారు అభిప్రాయ పడ్డారు. చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసే విధంగా ప్రతి పండుగను ఇదే తరహాలో నిర్వహించడం రవి స్కూలు యొక్క గొప్పతనం అని రవి స్కూల్ యాజమాన్యం మహేష్ శ్రీనివాసులుతెలియజేశారు ఈ పండుగ ప్రకృతి వ్యవసాయము ఆధ్యాత్మికత సమ్మిళితమైన పండుగ కావడంతో ఈ పండుగ హిందువులకు అతిపెద్ద పండుగ జరపడం జరుగుతుందన్నారు మొదటిరోజు బోగిన మనలో ఉన్న దుఃఖాలను పాపాలను భోగిమంటలో వేసి దహించే విధంగా చేయడం రెండవ రోజున మకర సంక్రాంతి సందర్భంగా మన పూర్వీకులకు దేవతలకు పూజలు జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదేవిధంగా మూడవ రోజున రైతుల పండుగ కనుమను జరుపుకుంటామన్నారు. మన ఆచార సంప్రదాయాలను నేటి విద్యార్థులకు తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం సర్వాయిపాలెం ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 10వ తేదీ నుండి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు కారణంగా సాంప్రదాయాలు కనుగొనంగా విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందం ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థి విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం భోగిమంటలు వేయడం మరి ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలు అయిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మకర సంక్రాంతి తెలుగు ప్రజలకు పెద్ద పండుగని దాన్య రాశుల, ఇల్లు చేరి రైతన్నల సంబరం అంబరాన్ని అంటే సమయమని ముగ్గుల ముంగిళ్ళ, గొబ్బెమ్మల పాటలు, గంగిరెద్దుల విన్యాసంలు హరిదాసుల కీర్తనలతో తెలుగు నెల కళకళలాడుతుందని సంతోషాలు పంచుతాయని తెలిపారు. సంక్రాంతి పండుగలు మొదటిదైన భోగి అత్యంత విశిష్టమైనదని భోగి అంటే అనుభవించడం, అని భోగి మంటలు, భోగి పండ్ల మనసును పరవశింపజేసేయాన్ని తెలిపారు. పండుగ విశిష్టతను తెలియజేయడమే ఈ వేడుక యొక్క ముఖ్య ఉద్దేశమని భవిష్యత్తు తరాలకు మన సాంస్కృతిని అందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలి : డాక్టర్ మహేష్



**కావలి, మేజర్‌న్యూస్ :** డాక్టర్ రామ్ సెంటర్ విశ్వదయ వెంగళరావు నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ పథకం కింద గర్భవ తులకు బాలింతలకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిహెచ్సి డాక్టర్ ఎం.మహేష్ అనంతరం వారు మాట్లాడుతూ.. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని గర్భవతులు, బాలిం తలు క్రమం తప్పకుండా డాక్టర్స్ ను కలసి వైద్య పరీక్షలు చేయించు కోవాలి, అలాగే రక్తహీనతల లేకుండా చూసుకోవాలని పౌష్టికాహారం తీసుకోవాలని గర్భవతులు ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వాలని కోరారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వదయ వారు క్యాల్షియం ఐరన్, పోలిక్ సిరప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి డైరెక్టర్ పూనం తాకిరెడ్డి, సామాజిక కార్యకర్త మలకొండ రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, ఎఎన్ఎంలు ఆశా వర్కర్లు, గర్భవంతు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది విజయ మోహన్ రెడ్డి మృతి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బార్ అసోసియేషన్ చెందిన సీనియర్ న్యాయవాది యర్రంరెడ్డి విజయమోహన్‌రెడ్డి(70) అనారోగ్యంతో శుక్రవారం నెల్లూరులో మృతి చెందారు. ఈయన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా జిల్లా శాఖలో న్యాయవాదుల సమస్యలపై పోరాడి నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. వీరు సివిల్ సివిల్ కేసులు వాదించడంలో మంచి పేరు తెచ్చుకున్నారు. న్యాయవాదులందరితో స్నేహంగా మెలిగే విజయ మోహన్ రెడ్డి మృతి పట్ల నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయ్యప్పరెడ్డి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, ఉపాధ్యక్షులు జల్లి పద్మాకర్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీనియర్ న్యాయవాది సత్తు అంకయ్య, ఐలు మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది జి.బాలసుబ్రమణ్యం, ఐలూ జిల్లా శాఖ కార్యదర్శి సీనియర్ న్యాయవాది చుక్కా రమేష్ దాసు గురుకుమార్ తదితరులు తమ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. అంత్యక్రియలు శనివారం జరుగుతాయని వారి మిత్రులు తెలిపారు.

## తూర్పు భాగాన స్థలం కేటాయింపు చేయండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** క్రైస్తవుల సమాధుల తోట నిర్మాణానికి మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటిక ప్రాంతంలో తూర్పు భాగాన కొంత స్థలం కేటాయింపు చేయాలని ముత్తుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేసింది. మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, స్థానిక సీనియర్ నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డిల సమక్షంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చి అభ్యర్థించారు. అదేవిధంగా క్రైస్తవుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కొంత స్థలం మంజూరు చేయాలని కోరారు. దీంతోపాటు అర్హులైన పాస్టర్స్ కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు తెలియజేశారు.శ్రీ ఈ మూడు డిమాండ్ల పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు ముత్తుకూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ తెలిపింది. కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథలయ చైర్మన్‌ను కలిసిన జిల్లా సెక్రటరీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రంథలయ చైర్మన్‌గా ఎన్నికైన మేకపాటి శాంతికుమారిని జిల్లా గ్రంథలయ సెక్రటరీ కుమార్ రాజా, వివిధ మండలాల గ్రంథలయ అధికారులు శుక్ర వారం మర్రిపాడులోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని గ్రంథలయాల అభివృద్ధికి కృషి చేయాలనీ ఆమెను కోరారు. తనపై విశ్వాసం ఉంచి జిల్లా గ్రంధాలయ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు వారి ముందు తెలియజేశారు. గ్రంథలయాల అభివృద్ధి కోసం అధికారులతో సమావేశం నిర్వహించి గ్రంథలయ వ్యవస్థను బలోపేతం చేస్తానని మేకపాటి శాంతి కుమారి వారి ముందు హామీ ఇచ్చారు. అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో రంగవల్లుల పోటీలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక కోపరేటివ్ కాలనీలో ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం సంతోషంగా ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థినీలలో సృజనాత్మకతను పెంపొందించేందుకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. గ్రామీణ జీవనశైలి సాంస్కృతం ప్రతిబింబించే విధంగా విద్యార్థులు రంగవల్లులను తమ ప్రతిభను కనబరిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులు అందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ రాజకుమార్ చౌదరి మాట్లాడుతూ.. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సామాజిక విలువలను పెంపొందించడానికి పండుగల విశిష్టతను తెలియజేయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తలపనేని ఉమా, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన అధికారులు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, డిప్యూటీ ఎంపీడీవోలు షాన్‌వాజ్, అంబటి రామచంద్రయ్య పరిశీలించారు. గ్రామంలోని సచివాలయం, కలువాయి రోడ్డు, తడి చెత్త పొడి చెత్త యార్డును జెసిబి పారిశుధ్యం చేయించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రగాయాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు సంఘటన శుక్రవారం మండలంలోని బత్తినవారిపల్లి గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గణేశ్వరపురం నుండి బైకు, టిప్పరు బయలుదేరి వస్తున్నాయి. మధ్యలో టిప్పర్ను క్రాస్ చేసే సందర్భంలో బైకు అదుపుతప్పి పడిపోవడంతో వెనుక వైపు నుంచి వస్తున్న టిప్పరు బైకు నడుపుతున్న వ్యక్తి చేతిమీదుగా వెళ్లడంతో చేయి తెగి అవతల పడిపోయిందని స్థానికులు తెలిపారు వెంటనే అతనిని అంబులెన్స్‌లో సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. అంబులెన్స్ పైలెట్ డ్రైవర్ మంద నరేష్ కాకర్ల హుటాహుటిన అక్కడికి వెళ్లి సకాలంలో స్పందించి చేరుకోవడం వలన అతను చేయి తిరిగి చికిత్స చేయించేందుకు వీలుగా వారు ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు వారిని అభినందించారు.

## మైనింగ్ తిప్పను పరిశీలించిన ఏడీ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడులో తిప్ప మైనింగ్ సంబంధించి ఉన్న వరికుంటపాడు సర్వే నెంబర్ 233, భాస్కరపురం సర్వే నెంబర్ 1లకు సంబంధించి సుమారు 16 హెక్టార్లలకి సంబంధించి మైనింగ్‌పై గత మూడు నెలల నుండి జరుగుతున్న పరిణామాలపై గ్రామంలో 150 మందితో నెల్లూరు కలెక్టరేట్లో స్పందనలో అర్జీలు సమర్పించారు. అందులో భాగంగా శుక్రవారం అర్జీలు వివరణలో భాగంగా నెల్లూరు మైనింగ్ ఏడి కే.శ్రీనివాసులు తిప్ప మైనింగ్ సంబంధించిన పరిసర ప్రాంతాలను పరిశీలించి నివేదికలను ఉన్నతాధికారులు పంపిస్తామని తెలిపారు. వచ్చినటువంటి అధికారులతో గ్రామస్తులు తమ గోడును చెప్పుకుంటూ ఇక్కడ మైనింగ్ సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని ఈ కొండే మాకు జీవనాధారం అని ఇక్కడ పనులు చేపడితే మా ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మైనింగ్ చేస్తే ఒప్పుకోమని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్, చల్లగాలి వెంకట మోహన్ షరాబు లక్ష్మనారాయణ, గ్రామ టిడిపి నాయకుడు షేక్ పేరయ్య, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లిపురంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ, ఏపీ టిడ్కో ల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అల్లీపురం టిడ్కో గృహ సముదా యాల ప్రాంగణాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ అధికారులతో కలిసి సంక్రాంతి సంబరాల కార్యక్రమాలను పర్యవేక్షించి వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సంక్రాంతి సంబరాలలో వయోవృద్ధులు, చిన్నా రులు, మహిళలను భాగస్వాములు చేస్తూ వివిధ రకాల రంగవల్లులు, చదరంగం, క్యారమ్, మ్యూజికల్ చైర్, ఇతర పోటీలను నిర్వహించామని, సాంస్కృతిక కార్యక్రమాలలో యువత కూడా భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్రాంతి సంబరాలను నిర్వహించే ప్రాంగణాలలో పరిశుభ్రత, పచ్చదనం నిర్వహణ పనులను పర్యవేక్షించా మని, పోటీలలో ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, స్థానిక టిడిపి నాయకులు, కార్పొరేషన్ హౌసింగ్ విభాగం అధికారులు, సిబ్బంది, టిడ్కో సిఎల్‌టిసిలు, అధికారులు పాల్గొన్నారు.

# ఠాగూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తొలిత ఉపాధ్యాయు నులు, విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణలో రంగవల్లులను తీర్చిదిద్దారు అనంతరం ప్లే క్లాస్ నుంచి 2వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థు లందరూ విద్యార్థిని విద్యార్థులందరికీ భోగి పళ్ళు పోయడం జరిగింది అలాగే విద్యార్థులు హరిదాసు, జంగం దేవర, సోది అమ్మ, గంగి రెద్దు వేషధారణతో స్కిప్టు ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు తెలియ జేయడం జరిగింది అనంతరం సంక్రాంతి పాట లకు నృత్యం చేయడం జరిగింది. ఆ తరువాత గాలిపటాల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. చివరిగా గొబ్బెమ్మల పాటలతో విద్యార్థులు, ఉపా ధ్యాయులు నృత్యం చేస్తూ భోగిమంటను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వి.రమణారెడ్డి, డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు కే.దొరస్వామి రెడ్డి, ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

# సొసైటీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని నిరసన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సహకార సంఘాల కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బందికి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక సెంట్రల్ బ్యాంకు ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు రాష్ట్ర సహకార సంఘాల జేఏసీ ఆదేశాల మేరకు వింజమూరు గరిమినపెంట కుడుముల దిన్నెపాడు కలిగిరి వింజమూరు సొసైటీలకు సంబంధించిన సీఈఓలు సిబ్బంది ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు సందర్భంగా వారు జీవో నెంబర్ 36ను వెంటనే అమలు చేయాలని 2019 24 సంవత్సరాలలో పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చట్టాలను సరిచేయాలని గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేసి ఆ చట్ట ప్రకారం గ్రాడ్యుటీని ఇవ్వాలని సహకార సంఘాల ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులు లాగా రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు చేయాలని సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రమాద బీమా ఐదు లక్షలు కల్పించాలని అదేవిధంగా ప్రతి ఉద్యోగికి టర్మ్ ఇన్సూరెన్స్ 20లక్షల పాలసీని చేయాలని దీనివల్ల ఉద్యోగ చనిపోయినట్లయితే ఆ కుటుంబానికి ఆధారం దొరుకుతుందన్నారు. అలాగే 2019 తర్వాత సంఘంలో చేరిన ఉద్యోగికి వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ క్లర్కులను లేదా కంప్యూటర్ ఆపరేటర్లను సీనియారిటీ ప్రకారం జిల్లాలో ఖాళీగా ఉన్న సీఈఓ పోస్టులను వీరితో భర్తీ చేయాలన్నారు. తదితర డిమాండ్ల సాధనకై చేస్తున్న నిరసన కార్యక్రమంను సెంట్రల్ బ్యాంక్ సిబ్బంది కూడా మద్దతు తెలిపారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వింజమూరు బ్యాంక్ చీఫ్ మేనేజర్ సిహెచ్ వి.సుబ్బారెడ్డి మేనేజర్ పి.నళిని అసిస్టెంట్ మేనేజర్ హరీష్ నగదు అధికారి మనోజ్ సీఈఓ మేకల రమణయ్యకొండాపురం కలిగిరి సిద్దన కొండూరు సొసైటీల సీఈఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కోలో కోలాహలంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం సమీపం లోని టిడ్కో గృహస ముదాయం ఆవరణలో మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ ఆధ్వ ర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను గురు, శుక్రవారాల్లో అత్యంత కోలాహలంగా నిర్వహించారు. భోగిమంటలు, రంగవ ల్లుల కార్యక్రమాలతోపాటు మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్‌చైర్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ తెలుగు దేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కౌన్సిలర్, పట్టణ తెలుగుమహిళ అధ్యక్షురా లు కొప్పోలు రమాదేవి తదితరులు పాల్గొని పోటీలను, సంబరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్, నాయకులు మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయంలో ఉన్న పేదలందరికీ సంక్రాంతి వేడుకలను ముందస్తుగా చూపాలన్న లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. హిందు వులకు అత్యంత పవిత్రమైన భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు కోరారు. అందరికీ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు.

# శ్రీ నేతాజీ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ నేతాజీ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వనిపెంట హైమావతి సర్పంచ్ ఎన్.సుజనా హాజరయ్యారు కళాశాల ప్రిన్సిపాల్ గురజాల గోపి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన హిందూ ఆచార సంప్రదాయాలను గుర్తు చేసే విధంగా ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా మన సంప్రదాయాలు మరుగునపడకుండా గుర్తు చేసేందుకు వీలు కల్పించే విధంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రంగవల్లుల పోటీలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరైనట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు ఒకరిని మించి ఒకరు పోటాపోటీగా రంగవల్లులను తీర్చిదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది మహిళలు ఉన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ముసునూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్-గెజిటెడ్ అధికారుల సంఘం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కావలి నాన్ గెజిటెడ్ పట్టణ అధ్యక్షులు ఎస్.శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉద్యోగస్తులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని సన్మానించారు. క్యాలెండర్ని అసోసియేషన్ యొక్క డైలీని ఎమ్మెల్యేకి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. వారిని పేరు పేరునా పరిచయం చేసుకొని అసోసియేషన్ సభ్యులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ డాక్టర్ ప్రతిమ, వైస్ ప్రెసిడెంట్ ఉమెన్స్ సిహెచ్ శ్రీదేవి, మహిళా చైర్పర్సన్ డాక్టర్ ఉజ్వల, కో చైర్ పర్సన్ డాక్టర్ ప్రమీల, సెక్రటరీ రాజు, ట్రెజరీ షాహుల్ అమిత్, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలలో**

# ముందస్తు సంక్రాంతి సంబరాలు




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి నిర్వహించారు. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పాఠశాలల ప్రాంగణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, భోగి మంటలు వేశారు. కామిరెడ్డిపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హరిదాసు వేషం ఆకట్టుకున్నది. విద్యార్థినులు గొబ్బెమ్మ నువ్వు తయారుచేసి పాటలతో నృత్యాలతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులలో పండుగ కిట్లు తక్షణమే పంపిణీ చేయాలి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ వెంటనే పండుగ కిట్లను, నిత్యవసర సరుకులను ఇవ్వాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు అర్బన్ మండల తహసిల్దార్ షఫీ మాలిక్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి, నెల్లూరు నగర కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ పేరుతో అనేక రకాల వాగ్దానాలు చేయడం జరిగిందని, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఆడబిడ్డ నిధి పేరుతో వాగ్దానం చేశారని అన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలలో పండుగలకు అవసరమైన వంటకాలు చేసుకునేందుకు డబ్బులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసే పండుగ కిట్లు, నిత్యావసర సరుకుల వల్ల ప్రతి ఒక్క కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. తెలుగువారు సంబరంగా జరుపుకునే సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలో సంబరంగా జరగాలంటే ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన నిర్ణయం తీసుకొని రేషన్ షాపుల ద్వారా పండుగ కిట్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.శివకుమారి, నగర అధ్యక్షురాలు ఎన్‌వి సుబ్బమ్మ, నాయకులు సంపూర్ణమ్మ, నాగలక్ష్మ, కొండమ్మ, మస్తానమ్మ పాల్గొన్నారు.

# పొదలకూరులో కార్డెన్ సర్చ్

- 22 వాహనాలు స్వాధీనం
- పేకాట, కోడిపందాలపై నిషేధం
- రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు వెల్లడి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలోని విజ్ఞేశ్వరపురం కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు బలగాలతో కాలనీలోని ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 22 మోటార్ బైక్ లను, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ఈ కార్డెన్ సర్చ్ నిర్వహించామన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసే క్రమంలో ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. విజ్ఞేశ్వరపురం కాలనీలో చెడు నడత కలిగిన వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎలాంటి జూద కేంద్రాలు నిర్వహించరాదని పేకాట, కోడిపందాలను నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి అమ్మకాలు చేసిన, సేవించిన పోలీసులు దృష్టికి తీసుకురావాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి నివారణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని పొదలకూరు వెంకటాచలం, కృష్ణపట్నం, నెల్లూరు రూరల్ సీఐలు శివరామకృష్ణ రెడ్డి, సుబ్బారావు, రవి నాయక్, వేణు, పొదలకూరు ఎస్ఐ మహమ్మద్ హనీఫ్, సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాపూరు సీవీకే జీజేసీలో సంక్రాంతి సంబరాలు

## బాలికలకు రంగవల్లి - బాలురకు కబాడీ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థినీ విద్యార్థులను కేరళ పట్ల ఆశిత పెంచేందుకు అదేవిధంగా తెలుగు సాంప్రదాయాలని గుర్తు చేసుకుంటూ స్థానిక సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి నిర్వహణ సారథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి సంబరాల పేరుతో రంగవల్లులు కబాడీ పోటీలు నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఆవరణలో బాలికలు రంగురంగుల ముగ్గులు వేసి వాళ్లలోని ప్రతిభను సాంప్రదాయపద్ధంగా చూపించారు. అనంతరం కళాశాల బాలురకు జాతీయ క్రీడ అయిన కబడీ పోటీలను డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వీ సాయిసుదీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పరిష్కరించుకుని ఇటువంటి సాంప్రదాయ బద్ధమైన పోటీలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి చెప్పారు. మన పూర్వీకులు కొనసాగించిన తెలుగు సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు గౌరవిస్తూ అవి కనుమరుగు కాకుండా ప్రతి ఒక్కరు సాంప్రదాయ బద్ధంగా ఆచరించేలా తెలియ చేయాల్సిన బాధ్యత నేటి విద్యార్థిని విద్యార్థులు పైన ఉందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణవేణి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయి కృష్ణ కళాశాల అధ్యాపకులు అధ్యాపకతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్రాలలో ఎంతో వైభవంగా జరిగే సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని గొల్లపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ మహమ్మదాపురం, పాపన్నగారి పల్లి మండల ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. సాంప్రదాయాలను ప్రతిబింబించేలా పాఠశాల ప్రాంగణం పండగ శోభను సంతరించుకుంది. సంక్రాంతి పండగను పురస్కరించుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలు, సంప్రదాయ వేషధారణ పోటీలను ప్రధానోపాధ్యాయులు ఏ.బలరామయ్య నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు తమ సత్తాను చాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ 1 కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు మన పూర్వీకుల ఆచారాలను, పండుగల విశిష్టతను తెలియజేయడానికే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.మాల్యాద్రి, ఏ.మాల్యాద్రి కే.మురళీకృష్ణ, పి.అల్లూరమ్మ, జే.స్వప్న, సిఆర్పి ఆంజనేయులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన 25వ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆత్మకూరు ఏఎంసి చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మితో కలిసి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ జనార్దన్ నాయుడు మాట్లాడుతూ.. పరీక్షలు ఇంకా నెల రోజులు ఉన్నందున విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులకు 25వ వార్షికోత్సవ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మ, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్ శిక్షణ శిబిరం ముగింపు




**రాపూరు, మేజర్‌న్యూస్ :** వెలుగు ప్రాజెక్టులో పని చేస్తున్న వీవోఏలకు విజన్ బిల్డింగ్ కార్యక్రమంపై అవగాహన, శిక్షణా కార్యక్రమాలను రాపూరు వెలుగు ఏపిఎం చంద్రశేఖర్ అధ్యక్షతన ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్థానిక మండల వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. 8 అంశాలపైన వీవోఏలకు అవగాహన కల్పించడంతోపాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారంతో శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా హాజరైన వీవోఏలకు పలు అంశాలపైన ఏపీఎం చంద్రశేఖర్ సుదీర్ఘంగా వివరించారు. నాలుగు రోజులు పాటు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన వీవోఏలు మండలంలోని అన్నిగ్రామాలలోని స్వయం సహాయక బృందాల సభ్యులకు పూర్తి అవగాహన కలిగేవిధంగా కార్యక్రమాలను చేపడతారని ఏపీఎం చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో వెలుగు సీసీలు శారదా, శ్రీనివాస్, రమణమ్మ, పెంచలయ్య, వైడిపి సీసీ సంజీవి, ఎఫ్పీఓ సీసీ కే వజ్రమ్మ మండలంలో పనిచేస్తున్న వీవోఏలు సిబ్బంది పాల్గొన్నారు.

## కిట్స్‌లో మన ఇల్లు- మన సంక్రాంతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్దూరుపాడులో ఉన్న సముదాయాల్లో శుక్రవారం సంక్రాంతి సందర్భంగా మన ఇల్లు- మన సంక్రాంతి అనే నినాదంలో భాగంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు అందించడానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి మున్సిపల్ ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయిరాం, మెప్మా సీఎంఎం భారతి కావలి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వార్డు నాయకులు కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘీయులు సంఘటితం కావాలి

● ఐక్యతారాగం అలపించాలి ● రాజ్యాధికారం సంకల్పం కావాలి ● సంఘనేతలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బలిజ, కాపు, తెలగ, ఒంటరి పేర్లుగా పిలువబడుతున్న బలిజ సామాజిక సంఘీయులందరూ సంఘటితం కావాలని, ఐక్యతారాగం అలపించాలని, ఒకే బాటలో నడవాలని, రాజ్యాధికారం సంకల్పంగా భావించాలని బలిజసంఘ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో నియోజకవర్గస్థాయిలో పెద్దఎత్తున నిర్వహించిన బలిజసంఘీయుల ఆత్మీయ సమావేశంలో నాయకులు పలువురు పాల్గొని ప్రసంగించారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఈ సమావేశం నిర్వహించారు. జనసేన నాయకుడు అనిల్‌రాయల్ అందరినీ స్వగతించగా శ్రీధర్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. శ్రీధర్ మాట్లాడుతూ.. బలిజ సంఘీయుల సంఖ్యాబలం రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉందని, దాదాపు30శాతం ఓటర్లున్నారని, గత చరిత్ర చూస్తే స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం అన్ని రంగాల్లో బలిజసంఘీయులు అత్యంత ప్రతిభావంతులుగా, పాలకులుగా ఉన్నారని, కర్నాటక, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులుగా వ్యవహరించారని, శ్రీకృష్ణదేవరాయలు ఇటు ఆంధ్రా, అటు కర్నాటకలో దిగ్విజయ పాలన సాగించి ఆదర్శంగా నిలిచారని, సినీరంగం, క్రికెట్‌రంగం, రాజకీయ రంగం, విశ్వవిద్యాలయాల రంగం, తదితర అన్ని రంగాల్లో అత్యంత ప్రతిభ చూపి ప్రథమస్థానంలో నిలిచారని, దివంగత వంగవీటిరంగా ఉద్యమనేతగా నిలిచి అందరిమదిలో చిరస్మరణీయుడుగా నిలిచారని చెబుతూ అనేక మంది ప్రముఖుల ప్రతిభను వివరించారు. ఓటమికి కృంగక, గెలుపుకు ఉప్పొంగక నాటినుండి నేటివరకు పవన్‌కళ్యాణ్ స్వంత నిధులు ప్రజలకందించి రాజకీయాలు చేసి నేడు ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారని, వారందరి స్ఫూర్తితో అందరం ఐక్యంగా ఉండాలని, సంఖ్యాబలం అధికంగా ఉన్న బలిజ సంఘీయులు రాజ్యాధికారం పొందేలా అందరం సంకల్పించాలని, అందుకు ఐక్యతే ఆయుధంగా భావించాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ప్రముఖ నేతలం దరిద్వారా బలిజ సంఘీయులు అణగద్రొక్కబడ్డారని, బిసి రిజర్వేషన్‌ను కొందరి కుట్రలతో కోల్పోయామని శ్రీధర్ పేర్కొన్నారు. రాష్ట్ర బలిజసంఘ నాయకుడు, నెంబర్1 మీడియా అధినేత మంచాల సాయిసుధాకర్ నాయుడు మాట్లాడుతూ.. సంఖ్యాబలం తక్కువ ఉన్నవారు పాలనసాగిస్తున్నారని, అధికంగా ఉన్న మన సంఘీయులు అధికారం చేపట్టలేకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా అందరం కనువిప్పు కల్గించుకుందామన్నారు. నాడు బీసీ రిజర్వేషన్ పోరాటంలో తాను కీలకంగా భాగస్వామినవగా 40కేసులు బనాయించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. పలు విపక్షల నేపధ్యంలో తాను రాష్ట్రంలో సంఖ్యాపరంగా నెంబర్‌వన్‌గా బలిజ సంఘీయులున్నారన్న యోచనతో తాను నెంబర్‌వన్ అనే మీడియాను ప్రారంభించానన్నారు. తనవంతుగా బలిజ సంఘీయులకు సహకారంగా ఉంటానని, రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బలిజసంఘ నాయకుడు తేలపల్లి రాఘవయ్య ప్రసంగిస్తూ కాపు కార్పోరేషన్ స్థానంలో స్వయంప్రతిపత్తిగల బలిజ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలిజకులస్థులందరూ అన్నిరంగాల్లో రాణిస్తున్నారని, ఉన్నత విద్యావంతులున్నారని, ఆర్థికంగా ఎదుగుతున్నారని, అయితే ఐక్యతలో కొంత నిర్లక్ష్యం ఉందన్నారు. రాజకీయాలకు డబ్బే ప్రధానం కాదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నుండి సార్వత్రిక ఎన్నికలవరకు బలిజసంఘీయులు పోటీచేసే పరిస్థితి రావాలని ఆయన కోరారు. స్టేజిపై నాయకులుందరూ చేయిచేయి కలిపి ఐక్యతాసంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం లీగల్‌సెల్ నాయకులు ఎల్.వి.రమణయ్య, నెల్లూరు జిల్లా సీనియర్ బిజెపి నాయకుడు, మాజీ కార్పోరేటర్ కరణం భాస్కర్, వెంకటగిరి జనసేన నాయకుడు తోట కృష్ణయ్య, కావలి జనసేన కన్వీనర్ అళహరి సుధాకర్, సర్వేపల్లి జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, ఏబివిపి నాయకుడు, హైకోర్టు న్యాయవాది నలిశెట్టి రాజేష్ తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో రాజరాజేశ్వరి ఆలయ చైర్మెన్ గూడంశెట్టి దొరబాబు, నెల్లూరు నగర జనసేన నాయకుడు నారదాసు రవి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి రమేష్, తెలుగుదేశం నాయకులు తోట సుబ్బారావు, ఇంటూరు నారాయణ, చాకలికొండ మాజీ ఎంపిటిసి మెంబర్ దిండు సురేష్, సర్వేపల్లి ఏఎంసి డైరెక్టర్ వాణీభవానీనాయుడు. ఆత్మకూరు పట్టణ, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బలిజసంఘ నాయకులు, సంఘీయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడిమూరు నందు ఉన్న శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు శుక్రవారం సంక్రాంతి ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా భోగిమంటను వేసి మంట చుట్టూ విద్యార్థినీ విద్యార్థులు కోలాటం ప్రదర్శించారు. ఈ కోలాట ప్రదర్శన అలరించింది అనంతరం మకర సంక్రాంతి పురస్కరించుకొని పొంగలిని చేసి దేవునికి నైవేద్యంగా సమర్పించారు. పాఠశాల అన్ని తరగతుల విద్యార్థులు భజన కోలాటం డాన్స్ కార్యక్రమాలను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన డాన్స్ ప్రదర్శనలు సంతోషాన్ని కలిగించాయి అనంతరం చిన్నారులు సైతం కోలాటంను ఎంతో ఉత్సాహంతో ప్రదర్శించారు. వారిలో ఉత్సాహాన్ని చూసి పెద్దలు ఎంతో ఆనందాన్ని పొందారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు అంకిరెడ్డి ఆర్.వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ.. భోగి పండుగను మూడు రోజులుగా జరుపుకుంటారని ఆ మూడు రోజుల్లో మూడు రకాలైన అంతరార్థాలు ఉన్నాయని తెలిపారు మన కుటుంబంలోని లోటుపాట్లు కష్టనష్టాలు దుఃఖ బాధలు వీటన్నిటిని మంట రూపంలో అర్పిస్తామని అదేవిధంగా రెండవ రోజు సూర్యుడు మకర రాశిలోకి వస్తాడని దానినే మకర సంక్రమణం అంటారని అందుచేత మన పూర్వీకులకు దేవతలకు పూజలు చేస్తామని పిండి వంటలు తయారు చేసుకుని ఇంటికి వచ్చిన బంధువులతో ఆనందోత్సవాలతో గడుపుతారన్నారు. అలాగే మూడవరోజు కనుమ పండుగను దీనినే రైతుల పండుగ అని కూడా అంటారు రైతులందరూ తమ పశువులను గోవులను శుభ్రం చేసి పసుపు కుంకుమతో పూజించి వాటికి తీపి పదార్థాలను అందజేస్తారన్నారు. రైతు అంటే పాడిపంటలతో వర్ధిల్లే విధంగా తమ పశు సంపద వృద్ధి వాటిని పూజిస్తారు అన్నారు. ఈ మూడు



రోజులు పండుగను హిందువులకు అతిపెద్ద పండుగ అని తెలిపారు కొత్త అల్లుళ్ళు ఇళ్లకు రావడం పిండి వంటలు తయారు చేయడం సరదాగా జరుపుకునే పండుగ ఈ సంక్రాంతి పండుగనే తెలిపారు ఈ పండుగలో ప్రకృతి వ్యవసాయము ఆధ్యాత్మికత అంతరాత్మకంగా ఉంటాయని వాటిని అర్థం చేసుకొని మనం నడుచుకోవాలి అన్నారు. అనేక పదార్థాలు ప్రకృతి అందించిన పదార్థాలు ఉపయోగిస్తామని దాని వల్ల ఆరోగ్యం కుదుటపడుతుందని వాతావరణం కాలుష్యం తగ్గించుకుంటుందని పక్షులకు మేత దొరుకుతుందని తెలిపారు. ఇంటిముందు రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్ది చూపరులకు ఆనందాన్ని కలిగిస్తారు. కనుక ఈ సంక్రాంతి పండుగ హిందువులకు అతిపెద్ద పండుగ జరుపుకుంటారు. కావున ఈ పండుగ అందరికీ శుభాన్ని కలిగించి శాంతిని కలిగించి ఆయురారోగ్యాలను కలిగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యు.వెంకటరెడ్డి, డి.కృష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం డి.శ్రీనివాసులు, షకీలా, భాను, రాధా, మమత, వై.శ్రావణి, తేజస్విని, నాగలక్ష్మి, వరలక్ష్మి, జయరామిరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బలిజ సంఘీయుల సంక్షేమం లక్ష్యంగా నెంబర్‌వన్ మీడియా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బలిజ సంఘీయుల సంక్షేమం లక్ష్యంగా, అందరికి తమవంతుగా అండగా ఉండాలన్న సదాశయంతో నెంబర్‌వన్ మీడియాను రూపొందించి ప్రారంభించానని నెంబర్‌వన్‌మీడియా మేనేజింగ్‌డైరెక్టర్ మంచాల సాయిసుధాకర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బలిజసంఘీయుల ఆత్మీయసమావేశంలో నెంబర్‌వన్‌మీడియా పోస్టర్లను సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈసందర్భంగా నాయకులందరికి నెంబర్‌వన జ్ఞాపికలను బహూకరించారు. గత ప్రభుత్వ హయాంలో నెంబర్‌వన్‌మీడియాకు అనేక ఇబ్బందులు కల్పించినా తట్టుకొని నిలబడ్డానని, బలిజసంఘీలయులకు మీడియాపరంగా నిర్లక్ష్యం జరుగుతున్నందున తనవంతుగా నెంబర్‌వన్ మీడియా సంపూర్ణసహకారమందించేలా నిర్ణయించానని ఆయన



వెల్లడించారు. ఈకార్యక్రమంలో బలిజసంఘ రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా నాయకులు మంచాల సాయిసుధాకర్‌నాయుడు, తేలపల్లి రాఘవయ్య, రాష్ట్ర తెలుగుదేశం లీగల్‌సెల్ నాయకులు ఎల్.వి.రమణయ్య, నెల్లూరు జిల్లా సీనియర్ బిజెపి నాయకుడు, మాజీ కార్పోరేటర్ కరణం భాస్కర్, వెంకటగిరి జనసేన నాయకుడు తోట కృష్ణయ్య, కావలి జనసేన కన్వీనర్ అళహరి సుధాకర్, సర్వేపల్లి జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు, ఏబివిపి నాయకుడు, హైకోర్టు న్యాయవాది నలిశెట్టి రాజేష్, రాజరాజేశ్వరి ఆలయ చైర్మెన్ గూడంశెట్టి దొరబాబు, నెల్లూరు నగర జనసేన నాయకుడు నారదాసు రవి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి రమేష్, తెలుగుదేశం నాయకులు తోట సుబ్బారావు, ఇంటూరు నారాయణ, చాకలికొండ మాజీ ఎంపిటిసి మెంబర్ దిండు సురేష్, సర్వేపల్లి ఏఎంసి డైరెక్టర్ వాణీ భవానీనాయుడు. తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరణ

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** న్యాయవాదుల సమస్యలపై పోరాడుతున్న స్టేట్ బార్ ఫెడరేషన్‌కు సంఘీభావంగా శుక్రవారం నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు విధులు బహిష్కరించారు. రాష్ట్ర హైకోర్టు 23 జూలై 25న జారీ చేసిన సర్కులర్‌ను రద్దు చేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలులోకి తేవాలని, జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర కింద స్టయిఫండ్ మంజూరు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ కోర్టు విధులను బహిష్కరించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి.అయ్యప్ప రెడ్డి కార్యదర్శి నాగరాజు ఉపాధ్యక్షులు జల్లి పద్మాకర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ విధుల బహిష్కరణ కార్యక్రమం జరిగింది.

## యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడులో యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ సభ్యులు, ప్రముఖులు ఆహ్వానితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. నూతన సంవత్సరం అందరికీ శుభాలు, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. యాదవ్ ఎంప్లాయిస్ సొసైటీ సామాజిక సేవా కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమానికి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఈ క్యాలెండర్ ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ ఉపాధ్యక్షులు ఉప్పు కొండయ్య, ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ యాదవ్, చల్లగాలి వెంకట మోహన్, మాల్యాద్రి, చెవుల వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రెటరీ మనోహర్ యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నిర్దేశించిన సమయానికి ఆస్తిపన్ను చెల్లించాలి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆస్తిపన్ను బకాయిదారులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నెల్లూరు క్లబ్‌కు సంబంధించిన బకాయిల విషయమై నిర్వాహకులను స్వయంగా కలుసుకున్నారు. నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను సుమారు 5.95 లక్షలు చెల్లించవలసి ఉన్నందున చెల్లించమని నెల్లూరు క్లబ్ నిర్వాహకులకు సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన మూలధనం పన్నుల నుంచి చెల్లిస్తున్నామని, నిర్దేశించిన సమయానికి పన్ను బకాయిలు చెల్లించి నగరాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ సివిఎస్ కిరణ్, వార్డ్ సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పాలన : ఎంపీపీ కేతా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని, అదేబాటలో ఆత్మకూరు మండలంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం ఆశయంగా, సంకల్పంగా తాను కృషి చేస్తున్నానని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిషత్ సర్వసభ్యసమావేశాన్ని ఎంపిడివో పి.రఫీఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షత వహించి నిర్వహించారు. ఈసందర్భంగా శాఖల వారీగా సంబంధిత అధికారులు తమ శాఖల కార్యకలాపాలను వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు తమ ప్రాంత సమస్యలను వివరించారు. ఈసందర్భంగా మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు తమ ప్రాంత అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి తమవంతుగా బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. తనవంతుగా మండలంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి శ్రద్ధతో కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. మన నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అభివృద్ధికోసం వందలాది కోట్ల రూపాయల నిధులు సాధిస్తున్నారని, ప్రత్యేక దృష్టితో ప్రణాళికాబద్ధంగా ప్రగతిని పరుగులు తీయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజాసమస్యలను తమవంతుగా ఇక్కడే పరిష్కరిస్తూ నిధుల ఆవశ్యకత ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళుతున్నానని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఇతోధికంగా



కృషిచేస్తున్న మంత్రికి అందరూ అండగా నిలవాలని, సహకారమందించాలని ఆయన ప్రజాప్రతినిధులను కోరారు. ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తెచ్చే సమస్యలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారానికి తనవంతుగా కృషి సాగిస్తున్నానని మండలాధ్యక్షుడు పేర్కొన్నారు. అధికారులు తమశాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిపనులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధతో నిర్వహించాలని, పర్యవేక్షించాలని కేతా సూచించారు. తహశిల్దారు పి.పద్మజాకుమారి సాదాబైనామా గురించి వివరించి రిజిస్టర్ కాకుండా అగ్రిమెంట్లతో ఉన్న భూములను రెగ్యులర్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేర్కొంటూ ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల జెడ్పిటిసి సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, అన్నిశాఖల అధికారులు, పలువురు ఎంపిటిసి సభ్యులు, పంచాయతీల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి ధ్రువీకరణ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పట్టణ ప్రణాళిక విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నక్ష సర్వే ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత కేటాయించి ప్రతి ఒక్కరు నిర్దేశించిన గృహాలకు సర్వేను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, అమెనిటీస్ కార్యదర్శులు, వీఆర్వోలతో సమన్వయం చేసుకొని వార్డు ప్లానింగ్ కార్యదర్శులు నక్ష సర్వే ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రధానంగా అపార్ట్మెంట్ లకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని, ప్రతీ భవనం కొలతలను తప్పనిసరిగా వివరాల నమోదు చేయాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మంగా చేపడుతున్న నక్ష సర్వే ప్రాజెక్టు ద్వారా ప్రజలకు కలిగే ఉపయోగాలను వివరించి వారి సంపూర్ణ సహకారాన్ని అందుకోవాలని సూచించారు. ప్రజలకు సంబంధించిన ఆస్తి ధ్రువీకరణ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి వివరాలను నమోదు చేయాలని కమిషనర్ వార్డు సచివాలయ కార్యదర్శులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాథరావు, ఏసీపీలు వేణు, సతీష్, టీపీబీఓలు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అడ్మిన్ కార్యదర్శులు, అమెనిటీస్ కార్యదర్శులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**కావలి, మేజర్‌న్యూస్ :** శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి నాగేశ్వరరావు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం కళాశాల కరస్పాండెంట్ బి.అయ్యలరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రంగవల్లి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి వారి స్థలాల్లో రకరకాల సంక్రాంతి ముగ్గులు వేసి అందరినీ ఆశ్చర్యపరిచినారు. అనంతరం గొబ్బెమ్మల పాటలతో పిల్లలందరూ గోపి పాటలు పాడి సంబరాలు చేసుకున్నారు. అనేక ఆటపాటల కార్యక్రమాలు అనంతరం భోగి మంటలు వేసి పిల్లలు సంక్రాంతి సంబరాలను సంక్రాంతి సెలవులు కంటే ముందుగానే కనులు విందుగా చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బృందం దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని చక్కగా కరస్పాండెంట్ బి.అయ్యలరెడ్డి మార్గదర్శకంగా ఉండి ఈ కార్యక్రమం అంతా ఒక సంక్రాంతి సందడి ఎలా ఉంటుందో,



సంక్రాంతి అంటే ఏమిటో వాటి విశిష్టతను గురించి పిల్లలకు చూపించడం, వివరించడం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం శ్రీ సాయి ఉన్నత పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నజీర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హాజరైన ఎంపీడీవోకి అలాగే అధ్యాపక అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రగతిస్కూల్లో సంక్రాంతి సంబరాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ప్రగతి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం అత్యంత ఘనంగా ఆనందోత్సాహాలతో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తులు దరించి భోగిమంటలు, ముగ్గులు తదితరాలు వేశారు. గొబ్బెమ్మలు పెట్టారు. పర్వదిన సాంప్రదాయాలతో వేడుకలను నిర్వహించగావిద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంతో సంతోషంగా పాల్గొని కార్యక్రమాలను నిర్వహించి ఆస్వాదించారు.

## సమగ్ర ఎరువుల యాజమాన్యంపై అవగాహన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సమగ్ర యాజమాన్యం వినియోగం గురించి రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు రైతులకు సూచించారు. శుక్రవారం మల్లూరు రైతు సేవ కేంద్రం వద్ద పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఏడిఏ మారుతీ దేవి, శాస్త్రవేత్త విజయ్ కుమార్ నాయక్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. రబీసీజన్ నందు మేలైన యాజమాన్య విధానాల గురించి తెలియజేశారు. రసాయనక విలువలు తగ్గిస్తూ జీవ ద్రవ ఎరువులు వాడకం పైన క్షేత్రస్థాయిలో తెలియపరిచారు. అదే విధంగా సామూహిక ఎలుకల నివారణ గురించి రైతులకు తెలియజేశారు. అనంతరం సిఎస్ఆర్ నిధుల ద్వారా పరిశ్రమలు అందజేసిన పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న రైతులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు

## జివో 36ను అమలు చేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం జివో 36ను అమలు చేయాలని సహకారసంఘాల సిబ్బంది డిమాండ్ చేశారు. ఆత్మకూరులో సహకార బ్యాంక్ ఎదుట ఈపరిధిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సియివోలు, సిబ్బంది ఐదవరోజైన శుక్రవారం కొనసాగించారు. వారు ఐదురోజుల క్రితం రిలేనిరాహారదీక్ష నిర్వహించిన విషయం విధితమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారసంఘాల యూనియన్ పిలుపుమేరకు ఆత్మకూరులోని జిల్లా కేంద్రసహకారబ్యాంక్ శాఖ పరిధిలోని అనంత సాగరం, బట్టేపాడు, భీమవరం, వెన్నవాడ, రాజవోలు, ఆత్మకూరు సిండికేట్ రైతుసేవా సహకార సంఘంల సియివోలు, సిబ్బంది రిలేదీక్షల్లో పాల్గొన్నారు. జివో36 వెంటనే అమలుపరిచి 2019, 2024కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వేతనసవరణ చేయాలని, ఇప్పటివరకు మధ్యంతరభృతి ఇవ్వాలణజ వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటి పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచి 5లక్షలకు తక్కువకాకుండా ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆయా సొసైటీల సిబ్బంది పాల్గొనగా బ్యాంక్ బ్రాంచిమేనేజర్, సూపర్‌వైజర్లు, సిబ్బంది వారికి మద్ధతు తెలిపారు.

## నాగార్జున స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ పట్ల అవగాహన కల్పించడానికి పాఠశాల యాజమాన్యం ఈ సంబరాలను ఏర్పాటు చేసింది. పాఠశాలను మామిడి తోరణాలతో సుందరంగా అలంకరించారు. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సంబరాల్లో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగి మంటవేసి, చిన్నారులపై భోగి పండ్లు పోశారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తూ సందడి చేశారు. విద్యార్థినిలు గొబ్బెమ్మలను పెట్టి, వాటిని పూలతో అలంకరించి పాటలు పాడుతూ చేసిన నాట్య విన్యాసాలు అలరించాయి. ముగ్గుల పోటీలో విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం కొత్త బియ్యంతో వండిన పొంగలిని విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మ దుర్గ, పాఠశాల యాజమాన్యం ఎ.సుబ్బారావు, జీఎన్.రెడ్డి, ఎ.చంద్రశేఖర్, సిహెచ్ కృష్ణ, జీవీఆర్, పాపయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
" 10 జనవరి 2026 "
NELLORE నెల్లూరు

# సాహో ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఆర్డీఓ పావని



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు సాహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో మొదటి పది స్థానాలు సాధించిన, ఇంటర్మీడియట్లో మొదటి ఐదు స్థానాలు సాధించిన తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులకు ఒక్కొక్కరికి 5వేల వంతున నగదు ప్రోత్సాహకాలు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థికి లాప్ లాప్, మండలంలోని 200 మంది తల్లి లేదా తండ్రి లేని విద్యార్థులకు సంక్రాంతి కానుకలు, పీ 4 కార్యక్రమంలో భాగంగా దత్తత తీసుకున్న జ్ఞానమ్మ బంగారు కుటుంబానికి 25వేల రూపాయలు నగదును శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆత్మకూరు ఆర్డీవో పావని మాట్లాడుతూ.. సాహెూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లి తండ్రులు లేని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని, మండలంలోని విద్యార్థులు సాహెూ ఫౌండేషన్ సేవలను వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిష్ బిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత పడచల నాగేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబంలో తల్లి లేదా తండ్రి లేదా ఒక్కొక్కసారి ఇద్దరినీ కోల్పోవడం చాలా బాధాకరమని, ఆ లోటు ఎవరూ తీర్చలేనిదని, అయితే వారికి కొంతవరకైనా భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మ, ప్రవాస భారతీయులు విద్యా ప్రదాత రామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, షార్ మాజీ అసోసియేట్ డైరెక్టర్ సుబ్బారావు, విశ్రాంత ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ జోనల్ మేనేజర్ రమేష్, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్న సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, సునీత, నాగేశ్వరరావు, పడచల సుబ్బమ్మ,, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మదేవి, పొంగూరు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, గంగిరామా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, సాహెూ ఫౌండేషన్ సభ్యులు కార్యావుల రమణయ్య, కలిశెట్టి రాజేంద్రకుమార్, గంగాధర్, సుధాకర్, తల్లిదండ్రులు, విద్యార్థులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ ఎంసీహెచ్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నెల్లూరులో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ మార్గదర్శకత్వంలో నిర్వహించబడిందని, అలాగే నారాయణ కుమార్తె షరణి ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహించి, విలువైన మార్గనిర్దేశనం చేశారని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సి.వెంకట్రావు తెలిపారు. ఈ వేడుకలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, ఉప ప్రధానోపాధ్యాయులు టి.లక్ష్మనారాయణ, ప్రాథమిక విభాగ ప్రధానోపాధ్యాయిని చంద్రకళ ఉపాధ్యాయులు జయలక్ష్మ, తెలుగు టీచర్ శ్రవంతి, జ్యోతిర్మయి, ఆర్ట్ టీచర్ సుకన్య, ప్రత్యూష, ఉపాధ్యాయ బృందం, ఏఓ వెంకట రమణ, ప్రీ-ప్రైమరీ విభాగం ప్రిన్సిపాల్ వీరేపల్లి హరిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ప్రత్యేక ఆకర్షణగా ఏపీ కైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్ (కైట్స్ నిపుణులు) పాల్గొని గాలిపటాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. నారాయణ టీమ్ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతు అందించారు. విద్యార్థులు రంగవల్లులు, జానపద నృత్యాలు, పాటలు, గాలిపటాల ప్రదర్శనలతో సంక్రాంతి పండుగ యొక్క సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ ముందస్తు సంక్రాంతి వేడుకలు విద్యార్థుల్లో భారతీయ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలు పెంపొందించడంలో ఎంతో దోహదపడ్డాయి. ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# అట్ట హాసంగా సిఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని బసినేనిపల్లిలో సిఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం అట్ట హసంగా ప్రారంభం అయ్యింది. టోర్నీకి 50 జట్లు పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ టోర్నమెంట్ని సీతారామపురం ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, వారి తనయుడు లోకేష్‌రెడ్డి ప్రోత్సాహంతో మండల యువత నిరహిస్తున్నారు. యువనేత లోకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, తనయుడు అభినవ్ రెడ్డి అండ దండలతో సీతారామపురం మండలంలో ప్రతి సంక్రాంతికి సిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా వివిధ రూపాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్బంగా వైస్ కన్వీనర్ రామిశెట్టి తిరుపతయ్య మాట్లాడుతూ.. యువనేత లోకేష్‌రెడ్డి యవతను ప్రోత్సహం ఇవ్వడంలో ముందు ఉంటారన్నారు. అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా మూడు జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గర్వ కారణంగా ఉందన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త జెట్టి ప్రవీణ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ పల్లె విజయమ్మ నూతన్, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, జిల్లా వైసీపీ నాయకులు గాజులపల్లి రామ్మోహనరెడ్డి, మాజీ వైస్ ఉపాధ్యక్షులు రామిశెట్టి తిరుపతయ్య, పాలకొలను వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, బాలినేని మాబయ్య, కలివెల సతీష్ కుమార్, పాణెం చంద్రమౌళి, భరత్ కుమార్ రెడ్డి, చప్పిడి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక 52వ డివిజన్ రంగనాయకులపేట ప్రాంతంలోని పినాకిని పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నిర్దేశించిన సమయంలోగా పార్కులో అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. స్థానిక 51వ డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ రకాల సివిల్ వర్క్స్ పనులను కమిషనర్ తనిఖీ చేసి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతు జానీ, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




## 12న నందవరంలో గంధ మహెూత్సవం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీ హజరత్ సయ్యద్ నజర్ -ఏ-ఆలం షాహిద్ బాబా 235వ గంధ మహెూత్సవం ఈనెల 12వ తేదీ సోమవారం రాత్రి నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా కుల మతాల అతీతంగా జరిగే గంధమహెూత్సవం పలు సంస్కృతిక కార్యక్రమాలు, అనంతరం మంగళవారం తెల్లవారుజామున గంధం గురువర్యులు హజరత్ సయ్యద్ అజీజూల్లా షా ఖాదరి, ప్రథమ కుమారులు సయ్యద్ కరీముల్లా (బాబా) గృహం నుండి గ్రామ ఊరేగింపుగా దర్గాకు చేరుతుందని తెలియజేశారు. ఈ గంధ మహెూత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. భకర్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దర్గా నిర్వాహకులు కోరారు.

## అమ్మవారికి వైభవంగా ఉద్యాపన పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం విశేషంగా రాహుకాల ఉద్యాపన పూజలో శ్రీ అమ్మవారికి చీరజాకెట్టు, 108 నిమ్మకాయల మాలలు సమర్పించారు. రాహుకాల దీపాలు చేసిన శ్రీ అమ్మవారిని దర్శించుకొన్నారు. ప్రతి శుక్రవారం భక్తుల విరాళముల ద్వారా దేవస్థానము తరవున అన్నదాన కార్యక్రమం జరుగుచున్నది. ఈ శుక్రవారము రెండు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయుట జరిగింది. అన్నదాన కార్యక్రమంను భక్తులు ఇచ్చిన విరాళములు ద్వారా నిర్వహించుట జరుగచున్నది. సాయంత్రం వేదపారాయణం, సంధ్యామేళం, రాత్రి కుంభ హారతులు, పల్లకీ సేవ కార్యక్రమాలు జరిగాయని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## ఏకేపీఎల్‌కు ఐసీసీ పర్యావరణ అవార్డు

▸ **సీఈవో జగదీష్ పటేల్**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ 19వ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛాంపియన్-ఎన్విరాన్మెంట్ ఎక్సలెన్స్ 2025 అవార్డును గెలుచుకుంది. శుక్రవారం సీఈఓ జగదీష్ పటేల్ మీడియాకు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కలకత్తాలో నిర్వహించిన పర్యావరణ భాగస్వామ్య సదస్సులో హెచ్ఎస్ఈ అధిపతి కౌశల్ సింగ్ కు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పర్యావరణ శాఖ రోష్ని సేన్ ఈ అవార్డును అందజేశారు. ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నందుకు బృందాన్ని ఏకేపీఎల్ సీఈఓ జగదీష్ పటేల్ ప్రశంసించారు. అవార్డు రావడం పట్ల సీఈఓమాట్లాడారు. స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుతమైన వ్యాపార పద్ధతులపై ఎకెపిఎల్ నిబద్ధతను ఈ అవార్డు గుర్తించిందని అన్నారు. ఎకెపిఎల్ వరుసగా రెండోసారి అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని సీఈఓ అన్నారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు.